క్లుప్తంగా

ఖిల్లా జైలు సందర్శన



నిజామాబాద్ రూరల్: నగరంలోని దాశరథి స్మృతి కేంద్రం ఖిల్లా జైలును శుక్రవారం సారంగాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్ మాట్లాడారు. విద్యార్థులకు డాక్టర్ దాశరథి, వట్టి కోట జైలు అనుభవాలను వివరించారు. విద్యార్థులు దాశరథి రాసిన పద్యాలను విని పించి నివాళి అర్పించారు. మరో తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ సుంకరి గంగాధర్ దాశరథి జీవిత విశేషాల తెలియజేశారు. పదో తరగతిలో వీర తెలంగాణ పాఠం రచించిన దాశరథి స్మృతులను ప్రత్యక్షంగా తెలియజేయడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీలత, సుజాత పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల నిరసన



నిజామాబాద్ నాగారం: పెన్షనర్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షను ప్రదర్శిస్తున్నాయని శుక్రవారం పెన్షనర్లు పెద్ద ఎత్తున పెన్షనర్ భవన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ -రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన చట్టం మూలంగా పెన్షనర్లు ఇకపై పే రివిజన్, డీఏ , తదితర ఆర్థిక ప్రయోజనాలకు దూరం అవుతారన్నారు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నాయకులు ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ నగదు రహిత వైద్యానికి ఒప్పుకున్న ప్రభుత్వం అమలకు మాత్రం చొరవ చూపించటం లేదన్నారు. ఈ నిరసనలో శిల్ప హనుమాన్లు, హుస్సేన్, సాంబశివరావు, బన్సీలాల్, పురుషోత్తం, రాధా కిషన్, లింగయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సమావేశాన్ని విజయవంతం చేయాలి



నిజామాబాద్ నాగారం : మాలల సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో ఈనెల 12న నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చొక్కం దేవదాస్, ప్రతినిధి ఆలుక కిషన్ పిలుపునిచ్చారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల కార్యాలయంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని శ్రీ రామా గార్డెన్స్ లో ఆదివారం జరిగే సమావేశానికి అతిథులుగా మంత్రిగడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు వస్తున్నారని పేర్కొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సిరికొండ: ఇందల్‌వాయి మండలం గన్నారంలో శుక్రవారం నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీల్లో సిరికొండ పీఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. వాలీబాల్ పోటీల్లో అండర్-17 విభాగంలో యం అక్షయ్, బి హరిక, కబడ్డీ అండర్-14 విభాగంలో యం సాయితేజ, యస్ అక్షర, శ్రీనితలు ప్రతిభ కనబర్చి డిస్ట్రిక్ జోనల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,28,200	వెండి(కిలో)	1,78,000
22 క్యారెట్స్	1,18,112	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	32	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	80
బీరకాయ	50	100	దోసకాయ	30	60
దొండకాయ	50	100	ఆలుగడ్డ	30	60
బీర్నీసుకాయ	100	180	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	100
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	100	180	చామగడ్డ	30	60
కొత్తిమీర	80	160	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	100
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

వంతెన నిర్మాణం కలేనా?

- మనోహరాబాద్- కలిగోట్ గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం
- ఇబ్బందుల్లో వాహనదారులు



మనోహరాబాద్- కలిగోట్‌ల మధ్య బైపాస్ రోడ్డు



రొడ్డం వాగు పైభాగంలో ధ్వంసమైన కాజ్‌వే

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్ కలిగోట్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కలగా మారింది. ఇరు గ్రామాల మధ్య రొడ్డం వాగు ఉంది. ఈ వాగు వర్షకాలంలో వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రతిఏటా వర్ష కాలం వచ్చిందంటే చాలు రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రస్తుతం మొక్క జొన్న కోతలు సాగుతున్న నేపథ్యంలో వాగు దాటి వ్యవసాయ పొలాలకు వెళ్లాలన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు అటు వైపు వేరే రోడ్డు గుండా వెళ్లాలంటే రెండు కిలో మీటర్లు దూరం వెళ్లి తిరిగి రావాల్సి ఉంటుంది. అదేవిధంగా రొడ్డం వాగు పైభాగంలో రైతుల పంట పొలాలకు వెళ్లే కాజ్‌వే ధ్వంసమైంది. రైతులకే కాక కలిగోట్, చింతలూర్ గ్రామాల వాహనదారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు . ఈ రెండు గ్రామాల ప్రజలు ప్రతి నిత్యం ఆర్మూర్ పట్టణ ప్రాంతానికి ఈ బై పాస్ రోడ్డు వెంట వెళుతుంటారు. ఈ వాగుపై వంతెన లేకపోవడంతో ఆర్మూర్ పట్టణంతో పాటు, జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ఉన్న తహసీల్, మండల పరిషత్తు కార్యాలయం, విద్యా వనరుల కేంద్రం, ఐకేపీ, ఎన్ఆర్ఈజీఎస్, మండల ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్‌లకు వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు అదనంగా రెండు కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి వంతెన నిర్మాణం చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వంతెన లేక ఇబ్బందులు పడుతున్నాం



రొడ్డం వాగుపై వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ప డుతున్నాం. అటు వైపు వ్యవసాయ పంట పొలాలకు వెళ్లలేకపోతున్నాం . ప్రస్తుతం రొడ్డం వాగులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వాగు దాటడానికి కష్టంగా మారింది. వాగుపై వంతెన నిర్మించి రైతుల కష్టాలు తొలగించాలి.

-గడ్డం గంగారెడ్డి రైతు, మనోహరాబాద్

రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది



మనోహరాబాద్,కలిగోట్ గ్రామాల మధ్య రొడ్డం వాగుపై వరద నీరు ఉధృతంగా పారుతోంది. దీంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రతియేటా వర్షాలు కురిసినప్పుడల్లా వాహనదారులు, రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజల కష్టాలను తొలగేలా చర్యలు తీసుకోవాలి.

-మాదరి నెహ్రూ, రైతు, మనోహరాబాద్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



గడ్కోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి



హోన్నాజీపేటలో.. ప్రారంభిస్తున్న అధికారులు

సిరికొండ/ధర్పల్లి : మండలంలోని గడ్కోల్ గ్రామంలో హోన్నాజీపేట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ వెంకంగారి జనార్దన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ మామిడి రాములు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు. అలాగే తూంపల్లి, గోప్య తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తూంపల్లి సొసైటీ చైర్మన్ రాములునాయక్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్లు బీమన్న, లక్ష్మణ్, బుచ్చన్న, ప్రవీణ్, దేవరాజు, వినోద్, అశోక్, సీఈవో దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్ ఐ రాజేశ్వర్ , సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు.సొసైటీ సీఈవో గంగ నరసయ్య, నాయకులు భగవాన్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రాజేందర్, శ్రీధర్ గౌడ్, సుభాష్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ క్షేత్రం సందర్శన



గూపన్‌పల్లిలో చిన్న కృష్ణుడి వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని గూపన్‌పల్లి శివారుల్లో గల నాగుల చిన్న గంగారం (చిన్ని కృష్ణుడు) అనే రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాడు. ఇందులో సేంద్రియ పద్ధతులతో తయారు చేసిన 22 రకాల వంగాడాలను సుదర్శన్ చక్రం ఆకారంలో రూపొందించారు. అలాగే 23 రకాల వంగాడాలతో చిన్నికృష్ణుడి విజిటింగ్ కార్డు రూపొందించారు. ఇందులో తన పేరు, ఫోన్ నంబరు, ప్రకృతి వ్యవసాయం,తన స్వగ్రామం జక్రాన్‌పల్లి మండలం చింతలూర్ గ్రామంతో కూడిన వివరాలను ఉంచారు. ఈవ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం నగరంలోని ప్రెసిడెన్సి హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను విద్యార్థులు చిన్ని కృష్ణుడిని అడిగితెలుసుకున్నారు. చిన్నికృష్ణుడి వ్యవసాయ క్షేత్రంలో 101 దేశీవాలీ విత్తనాలను అందుబాటులో ఉన్నాయి. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి జారీచేసిన జీవో నంబర్ 9ని అమలు చేసేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నిస్తే, హైకోర్టుకు వెళ్లి స్టే తేవడం దురదృష్టకరమన్నారు. ఇందుకు ప్రధాన కారణం బీజేపీదేనన్నారు. ఎంపీలు అరవింద్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తెచ్చే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్ది వెంకట్ రాములు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు బహుజన బీడీ కార్మిక సంఘం 2వ మహాసభలు

నిజామాబాద్ సిటీ: బహుళ జన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ర్యాలీ, మధ్యాహ్నం 2 గంటలకు పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ మహాసభకు రాష్ట్ర మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరాములు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్, ఆర్యనగర్, పవర్‌హౌజ్ కంపౌండ్, మిర్చి కంపౌండ్, అర్సాపల్లి సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా రెండో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్-1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

నగరంలోని సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా రెండో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్-2 ఏడీఈ ఆర్ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గంగస్థాన్ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

'అంగీకార్' పోస్టర్ ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని బల్దియా కార్యాలయంలో శుక్రవారం అంగీకార్ పోస్టర్‌ను మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈగృహ నిర్మాణ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ పవన్‌కుమార్, డీఈ ప్రభు, ఏఈ నివర్తి, సీఎల్‌టీసీ హరిత, డీఈవో లక్ష్మణ్‌రావు, టీపీఆర్వో చిదుర రమేష్ గుప్త పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి



నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక ఆలయాల్లో శుక్రవారం సంకష్టహర చతుర్థి పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సార్వజనిక్ గణేష్ ఆలయం, మహాగణపతి దేవాలయం(బొడ్డెమ్మ చెరువు), సిద్ధివినాయక స్వామి దేవాలయం (గాయత్రినగర్), శుభం కరోతి గణపతి ఆలయం (మున్సిపల్), లక్ష్మీగణపతి మహా ఆలయం(బోర్గాం)లో గణనాథునికి భక్తులు పంచామృతాభిషేకం, గరికపూజ, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్లు భూషణ్‌చారి, మచ్చ చంటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

17న లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠ

నిజామాబాద్ రూరల్: బాసర పుణ్యక్షేత్రంలో ఈనెల 17 నుంచి 19వరకు లలిత చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠ ,కుంబాభిషేకం మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని న్యాల్‌కల్‌లోని శ్రీ లలితాదేవి ఆశ్రమాలయ పురోహితులు వేలేటి రాజేందర్ శర్మ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈకార్యక్రమానికి జగద్గురు శ్రీ విదుశేఖర భారతి మహాస్వామి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిటి మిల్ల హరి ప్రసాద్ , సభ్యులు కొమ్మ సుధాకర్, మోటూరి వెంకటేశం, గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



మోపాల్: బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఏఎంఓ బాలకృష్ణ పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో జిల్లాలోని పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండ్రోజుల శిక్షణాకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ బాలికలు కేవలం చదువుపైనే కాక అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కానీ దురదృష్టవశాత్తు కొంత మంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వారి జీవితాలతో ఆడుకోవడం బాధాకరమన్నారు. హెచ్ఎం శంకర్, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్ అనేక అంశాలపై వివరించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా నుంచి ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు రమాదేవి, సననాజ్ పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా ముందుకు



మాట్లాడుతున్న ఉదయసూర్యభగవాన్

నిజామాబాద్ నాగారం : సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్‌లు ముందుకు సాగుతున్నాయని లయన్స్ నిజామాబాద్ రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ నిజామాబాదు రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు కోశాధికారుల సమావేశం శుక్రవారం నగరంలోని సందీప్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శుభారంభ్ పేరిట ఒకే రోజు 85 సేవా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పర్చాలని సూచించారు. లయన్స్ జిల్లా కార్యదర్శి డి.యాదగిరి, అదనపు కోశాధికారి పి.లక్ష్మినారాయణ,రీజియన్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు,రీజియన్ పీఆర్వో గంగాదాస్, జోన్ చైర్మన్లు దారం భూమన్న,బొబ్బ నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

స.హ.చట్టంపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకట్‌రావు



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కాంత్‌రావు

ఇందల్వాయి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై తహసీల్దార్ వెంకట్‌రావు ఆధ్వర్యంలో అవగాహన సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని,ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత వ్యవధిలో అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎంపీడీవో అనంత్‌రావు, డీ.టీ శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో..

నిజామాబాద్అర్బన్: జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కాంత్ రావు మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను వివరించారు. ఉద్యోగులు స.హ.చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నార్త్ మండల ఉద్యోగులు ప్రభాకర్, శామ్యూల్ సీనియర్ సహాయకులు శ్రీలత, శ్రీలేఖ తదితరులున్నారు.

రెడ్డి జాగృతి నాయకుల దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



నాలుగో టౌన్‌లో అరెస్టయిన నాయకులు

నిజామాబాద్ నాగారం: నగరంలోని తిలక్ గార్డెన్ చౌరస్తాలో రెడ్డి జాగృతి నాయకుల దిష్టి బొమ్మను శుక్రవారం బీసీ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా బీసీ సంఘం నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్ మాట్లాడారు. ప్రభుత్వం బీసీలకు కేటాయించిన 42శాతం రిజర్వేషన్లను వ్యతిరేస్తూ రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో కేసు వేసి రిజర్వేషన్లు నిలుపుదల చేయించినందుకు నిరసనగా వారి దిష్టి బొమ్మను దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బీసీలకు న్యాయంగా రావాల్సిన హక్కులను సాధించుకుంటామన్నారు. బీసీ ద్రోహులకు తగిన గుణపాఠం చెబుతామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం గంగ కిషన్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేస్తామని రాష్ట్ర నాయకులు ఆకుల ప్రసాద్, బసవ సాయిరాజ్, విజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో పోల్కం గంగ కిషన్, బగ్గలి అజయ్, విజయ్, శ్రీలత, ఆకుల ప్రసాద్, బసవసాయి, జయ, రుక్మిణి, మాకు రవి, తోట మహేష్, సత్యనారాయణ, బాలన్న, రూరల్ నాయకులు నర్సయ్య, కెంపు సాయిలు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకుల ముందస్తు అరెస్ట్

బీసీ ద్రోహులకు వ్యతిరేకంగా శుక్రవారం నిరసనలు చేస్తారనే సమాచారం తెలిసిన పోలీసులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర నాయకులు సత్యప్రకాశ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యాల శంకర్‌ను ముందస్తు అరెస్ట్ చేసి నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.


సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ముస్కె సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని కోటగల్లిలోని శ్రామిక భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సూర్యం మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో ఎన్నికల నోటిఫికేషన్‌ను వాయిదా వేసిన ప్రభుత్వాలు, ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును ఇప్పటికీ అమలు చేయకపోవడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయించాల్సిన బాధ్యత మోదీ ప్రభుత్వానిదేన్నారు. దేశంలో, రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయాలన్నారు. ఆటో, హమాలీ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీయూసీఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వి.కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి,నాయకులు మురళి, కి రణ్, లింగం, గంగాధర్, మక్కన్న తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీఎంకు టీఎన్‌జీవో వినతి



వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు



పుష్పగుచ్ఛం ఇస్తున్న కమిషనర్ దిలీప్‌కుమార్

సుభాష్‌నగర్/నిజామాబాద్ సిటీ : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్‌జీవోస్, రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్‌లో హెలిప్యాడ్ వద్ద సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలను సీఎంకువివరించారు.టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్, ప్రధాన కార్యదర్శి నేతికుంట శేఖర్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, జాఫర్‌హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఇందిర, శ్రీవేణి, విజయలక్ష్మీ, సునీల్, స్వామి, మారుతి, శశికాంత్‌రెడ్డి, వనమాల సుధాకర్, తదితరులున్నారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డిని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కలిశారు. కలెక్టర్‌తో పాటు బల్దియా కమిషనర్ సీఎం వెంట ఉండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ రేవంత్‌రెడ్డిని కలిశారు.విపుల్‌గౌడ్‌ను సీఎంకు పీసీసీ చీఫ్ పరిచయం చేశారు.





సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌లతో విపుల్‌గౌడ్, దాసరి నర్సింలు